




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ శిష్యుడు:- శరణాగతి అంటే?

సద్గురు:- జీవితం అనేది Already షూటింగ్ **పూర్తయిపోయి** రిలీజ్ అయిన **సినిమా** లాంటిది. సినిమా పూర్తయ్యే వరకు ఇక నీవు చేయగలిగేది, మార్చగలిగేది **ఏమీ లేదు.**

➡ "సాక్షి"గా, ప్రేక్షకుడిగా **చూస్తూ** ఉండడం తప్ప.

➡ సుఖమైనా, దుఃఖమైనా Face చేయి, Taste చేయి.

➡ అన్నింటికీ **సిద్ధపడి** ఉండడమే మహాసిద్ధి.

అదే **శరణాగతి.**

❖ శిష్యుడు :- సృష్టి, స్థితి, లయలెందుకు?

సద్గురు :- ఇదంతా మాయమయ **లీలా** విశేషం.

➡ లీల అన్నాక **'ఎందుకు?'** అన్న ప్రశ్నకు తావులేదు.

➡ లీలను లీల గానే **దర్శించడం** కంటే పరమార్థం వేరే ఏమీ లేదు.

➡ చూ-స్తూ ఉం-డు (సాక్షితత్వం)

ఈ నాలుగు అక్షరాలే **ఆధ్యాత్మిక సారం.**